రంగారెడ్డి । వికారాబాద్ । మేడ్చల్
వార్త



# కేశవరెడ్డి పాఠశాలలో పలువురు విద్యార్థులు అస్వస్థత

## - పరిశీలించిన వికారాబాద్ డీఈఓ రేణుకాదేవి

**పూడూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త :**

వికారాబాద్ జిల్లా పూడూరు మండలం పరిధిలోని మన్నెగూడ సమీపంలో ఉన్న కేశవరెడ్డి రెసిడెన్సియల్ పాఠశాలలో చదువుతున్న పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు విద్యార్థుల తల్లిదండ్రులు మంగళవారం ఆందోళనకు దిగారు.పాఠశాలలో 11 వందల మంది పైచిలుకు ఉన్న విద్యార్థులలో సుమారు 30మందికి పైగా జ్వరం,గొంతునొప్పి వంటి కారణాలతో సోమ,మంగళవారాల్లో అసక్వస్థతకు గురికాగా,గమనించిన పాఠశాల సిబ్బంది వికారాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు.ఈ విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకొని ఫుడ్ ఫైజన్‌వల్లనే విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు ఆరోపిస్తూ,తమకు కనీసం సమాచారం కూడా ఎందుకు ఇవ్వలేదని పాఠశాల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తంచేశారు.కేవలం వాతావరణ మార్పువల్లనే విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని,ఫుడ్‌ఫైజన్‌వల్ల అయితే వాంతులు,విరేచనాలు వచ్చేవని,అలాంటిదేమి లేదని పాఠశాలలో ఉన్న 11 వందల మంది విద్యార్థుల్లో కొందరే అస్వస్థతకు గురైనట్లు,విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల సిబ్బంది వివరించారు.విద్యార్థుల అస్వస్థత సమాచారాన్ని అందుకున్న వికారాబాద్ జిల్లా విద్యాధికారి రేణుకాదేవి పాఠశాలను సందర్శించి అస్వస్థతకు గల కారణాలపై ఆరా తీశారు.డైనింగ్ హాలులో ఉన్న భోజనాలను పరిశీలించారు.అనంతరం పాఠశాలలోని వంటగది,పాఠశాల పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులు అస్వస్థతకు గురైతే వారి తల్లిదండ్రులకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని పాఠశాల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.పాఠశాల గదులతోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.విద్యార్థులకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు.పాఠశాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకున్నారు.


పాఠశాల సిబ్బందితో వాగ్వాదం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు


విద్యార్థులు చేస్తున్న భోజనాన్ని పరిశీలిస్తున్న జిల్లా విద్యాధికారి రేణుకాదేవి

## అన్నోజిగూడలో వైభవంగా బంజారాల బోనాల ఉత్సవాలు

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 2, ప్రభాతవార్త:**

పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడలో బంజారాల బోనాల ఉత్సవాలు మంగళ వారం ఘనంగా జరిగాయి. బోనాల ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎస్‌టీ సెల్ చైర్మన్ రమావత్ బాల్య నాయక్, ఆర్టిఏ కమిషనర్ శంకర్ నాయక్, పోచారం మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కార్పొరేటర్ సుమన్ నాయక్, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.


అన్నోజిగూడలో బంజారాల బోనాల వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ఎస్‌టీ సెల్ చైర్మన్ రమావత్ బాల్యానాయక్ తదితరులు.

# ఇంటర్ జీవితానికి మలుపు

**-విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**
**-విదేశ విద్యకు ప్రభుత్వం రూ.20 లక్షల ఆర్థిక సహాయం**
**-ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి**

**మొయినాబాద్ ఆగస్టు 2, ప్రభాతవార్త :**

ఇంటర్ విద్యా అనేది విద్యార్ది జీవితంలో కీలకమైన దశ అని ఇంటర్ విద్యా అనేది జీవితాన్ని మలుపుత ఇప్పుతుందని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మొయినాబాద్ మండలంలోని తోల్కట్ట గ్రామ పరిధిలోని చేవేళ్ల గురుకుల పాఠశాలలో జూనియర్ కళశాలను ప్రారంభించారు, చేవేళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ వాణీదేవి, జెడ్పీచైర్ పర్సన్ అనితా రెడ్డి హాజరయ్యారు, జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఇంటర్ విద్యాఅనేది విద్యార్థి జీవంతంలో కీలక మలుపు తిప్పుతుందన్నారు, తెలంగాణ గురుకుల విద్యార్థులు ప్రపంచంలో ఎక్కడికి పోయినా అత్యుతమంగా రాణించేలాగా ముఖ్యమంత్రి చొరవ తీసుకుంటున్నారని అన్నారు, ఈ వయస్సులోనే జీవితానికి బంగారు బాటలు వేసుకోవాలని విద్యార్థులకు తెలిపారు, గురుకులాల్లో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులాగా అన్ని విషయాల్లో విద్యార్థులకు ధైర్యం ఇస్తున్నట్లు తెలిపారు, రాష్ట్రంలో దాదాపు 4 వందల పై చీలుకు జూనియర్ కళశాలలు ఏర్పాటు చేసిన గణత ముఖ్యమంత్రి కేసిఆర్ దని అన్నారు, 1155 గురుకుల పాఠశాలలను జూనియర్ కళశాలలుగా అప్‌గ్రెడ్ చేస్తూ, 78 డిగ్రీ కళాశాలలు, 2 పీజి కాలశాలలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, ముఖ్యమంత్రి కేసిఆర్ కోచింగ్ సెంటర్లు, జిల్లాకో స్టడి సెంటర్ ను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు అండగా ఉన్నారన్నారు, విద్యార్డులను ఏద్దేశించి ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ పేద, మధ్యతరగతి విద్యార్డులకు విదేశీ విద్యా కలగా మిగలవద్దని 20 లక్షల ఓవర్‌సీస్ స్కాలర్‌షీప్ ఇస్తుందని ఈ స్కాలర్‌షీఫ్ ద్వార ఇప్పటికి రాష్ట్రంలో 5వేల మంది లబ్ది పొందారన్నారు, ఆడపిల్ల చదువు ఇంటికి వెలుగుఅని అన్నారు, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి మాట్లాడుతూ ఉన్నత విద్యలో అమ్మాయిలు 70 శాతం మంది బాలికలు యూనివర్సిటిలలో చదువుతున్నారని అందువల్లే ముఖ్యమంత్రి రాష్ట్రంలో మహిళ యూనివర్సిటి ఏర్పాటుచేశారని గుర్తు చేశారు.కార్యక్రమంలో జిల్లా చైర్‌పర్సన్ అనితారెడ్డి, జెడ్పిటీసి కాలే శ్రీకాంత్, ఎంపీపి నక్షత్రం జేవంత్, ఆర్‌సీవో డా.శారధా వెంకటేష్, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, ఎంపీడీవో సంధ్యా, ప్రిన్సిపల్ రమాదేవి, తధితరులు పాల్గోన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేసి కళశాలను ప్రారంభిస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి



# మాటలు జాగ్రత్త..

**-ప్యాకేజీ రాజకీయాలు మానండి**
**-ఎమ్మెల్సీ మహేందర్ వర్గీయుల వార్నింగ్**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

ప్యాకేజీ రాజకీయాలకు పాల్పడే వ్యక్తులు నేడు నీతి సూక్తులు వల్లెవేయడం సిగ్గు చేటని ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి వర్గీయులైన తాండూరు మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు వ్యాఖ్యానించారు. ఐదేండ్ల పదవి కాలం కోసం ఎన్నికైన మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న పరిమళ్ రాజీనామా చేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. సొంత పార్టీ కౌన్సిలర్లపై దుర్భాషలాడుతున్న రాజుగౌడ్ వల్ల టీఆర్‌ఎస్‌కు నష్టం కల్గుతుందన్నారు. మంగళవారం తాండూరులోని ఎమ్మెల్సీ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సీనియర్ నేత పట్లోళ్ల నర్సింహులు, కౌన్సిలర్లు బోయ రవిరాజ్, వడ్డె రామకృష్ణ, అబ్దుల్ రజాక్, మాజీ కౌన్సిలర్ జుబేర్‌లాల మాట్లాడారు. గతంలో మహేందర్‌రెడ్డి ద్వారా లబ్దిపొందిన రాజుగౌడ్ ఇటీవల ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి వర్గంలో చేరి అవకాశవాద రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్యాకేజీలకు రుచిమరిగిన రాజుగౌడ్ పక్కా అవకాశవాదని మండిపడ్డారు. తాను ప్యాకేజీ తీసుకోలేదని ప్రమాణం చేసే దమ్ముందా అంటూ పట్లోళ్ల నర్సింహులు సవాలు విసిరారు. ఎమ్మెల్సీ వర్గంలో ఉన్నపుడు ఎమ్మెల్యేను ధూషించి నేడు నామినేటెడ్ పదవి కోసం మోకరిల్లారని ఎద్దేవా చేశారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలని హితవు పలికారు. పార్టీ అధిష్ఠానం ఆదేశాలను తుచ పాటిస్తామన్నారు. కేటీఆర్ నుంచి ఆదేశాలు వచ్చిన తర్వాత స్వప్న పరిమళ్ రాజీనామా చేస్తారని, అధిష్ఠానం ఎవరికి అవకాశం కల్పిస్తే వారిని చైర్‌పర్సన్ సీటులో కూర్చోబెడతామని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలకు అవకాశం కల్పించే విధంగా సొంతపార్టీ నేతలు విమర్శలపై అధిష్ఠానం సీరియస్‌గా తీసుకుంటుందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే కలిసి టిక్కెట్లు కేటాయించారని గుర్తు చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎమ్మెల్యే రోహిత్ తనకు టిక్కెట్ నిరాకరించినా ఇండిపెండెంట్‌గా పోటీ చేసి 600 మెజార్టీతో గెలుపొందానని బోయ రవిరాజ్ అన్నారు. కొంతమంది ఐరెన్‌లెగ్‌లు ఎవరి పక్షాన చేరితే వారికి కష్టకాలం దాపురించినట్లేనని వడ్డె రామకృష్ణ ఎద్దేవా చేశారు. తమ వద్ద ఏ,బీ గ్రూపులు లేవని జుబేర్‌లాల అన్నారు. సొంత పార్టీ నేతలపై బురదజల్లే వ్యక్తుల బుద్ధి మార్చుకోవాలని అబ్దుల్ రజాక్ హితవు పలికారు. మాట్లాడే ముందు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలని, చీటికి మాటికి నోరు జారితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని నర్సింహులు అన్నారు.

# వర్షాలకు దెబ్బతింటున్న కూరగాయ పంటలు

## -ఆదుకోవాలంటున్న అన్నదాతలు


వర్షానికి కుళ్లిపోయిన టమాట పంట


బాధిత రైతు వెంకట్‌రెడ్డి

**షాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త :**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పంటలు పూర్తిగా దెబ్బతింటున్నాయి. కూరగాయాలు, పూల తోటలకు తీరని నష్టం జరుగుతుంది. అప్పులు చేసి సాగుచేస్తున్న పంటలు దిగుబడి రాక తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. షాబాద్ మండల పరిధిలోని పొలారం గ్రామానికి చెందిన వెంకట్‌రెడ్డి రూ.50వేలు ఖర్చుపెట్టి అర ఎకరం భూమిలో టమాటా సాగు చేశాడు. పంట ఏపుగా పెరిగి కోతకు వచ్చేసమయంలో వర్షాలు మొదలయ్యాయి. దీంతో టమాట కాయలు చెట్టుపైనే కుళ్లిపోవడం ప్రారంభించాయి. అప్పు చేసి సాగుచేసిన పంటలు కళ్లముందే కుళ్లిపోతుండటంతో రైతు తట్టుకోలేకపోతున్నాడు. అతివృష్టి కారణంగా దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

**అప్పు చేసి సాగు చేశా....దిక్కు తోచడం లేదు : రైతు వెంకట్‌రెడ్డి ....**

గత రెండు సంవత్సరాలుగా ఏ పంటలు సాగు చేసిన పెట్టుబడులు సైతం రాకపోవడంతో ఈసారి కూరగాయలతోనైన అప్పులు తీర్చుకుందామని టమాటా సాగు చేశా. ఎరువులు చల్లి మందులు కొట్టి కంటికి రెప్పలా కాపడుకుంటూ వచ్చా. మళ్లి దురదృష్టం అతి వర్షం రూపంలో వచ్చింది గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు టమాటలు చెట్టుపైనే కుళ్లిపోతున్నాయి. ఏం చేయాలో తోచడం లేదు.

# పీర్జాదిగూడలో బండి సంజయ్‌కు ఘన స్వాగతం

**మేడిపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త:**

యాదాద్రిలో ప్రజా సంగ్రామయాత్రకు వెలుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్‌కు పీర్జాదిగూడలో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్బంగా బోడుప్పల్, పీర్జాదిగూడ నగరాలకు చెందిన బిజెపి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఆయనకు స్వాగతం తెలిపేందుకు వరంగల్ జాతీయ రహదారిపై బారులుతీరారు. మంగళవారం ఉదయం పీర్జాదిగూడకు చేరుకున్న బండి సంజయ్‌కుమార్‌కు బోడుప్పల్‌కు చెందిన కార్పొరేటర్, బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామల పవన్ రెడ్డి, జంట నగరాల బిజెపి అధ్యక్షులు గోనె శ్రీనివాస్, నమిలికొండ అనిల్‌రెడ్డిలు కార్యకర్తలతో కలిసి ఘన స్వాగతం పలుకుతూ గజమాలతో సత్కరించారు. అనంతరం పీర్జాదిగూడలో కొద్దిసేపు ఆగిన బండి సంజయ్ బిజెపి జెండాను ఆవిష్కరించారు. తెలంగాణలో రానున్నది బిజెపి ప్రభుత్వమేనని, రాష్ట్రంలో కమలం వికసించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, బండారు పవన్‌కుమార్‌రెడ్డి, విజయ్‌కుమార్, చిత్తరంజన్‌రెడ్డి, రాసాల నరి ్సంగరావు, తలారి రవి, ప్రగతి, విజయలక్ష్మి, మిరుపలి జయపాల్‌రెడ్డి, శాడగొండ కరుణాకర్‌రెడ్డి, వెంకటాచారి, రాణి, సుధ, గీతారాం, జహెదాబేగం, రజనీరెడ్డి, రమేష్‌చారి, మహేందర్‌రెడ్డి, మహేష్, నవనీత, ప్రవీన్‌రెడ్డి, శాస్త్రీ, స్వరూప్, మాధవి, అమరేందర్‌రెడ్డి, లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.


పీర్జాదిగూడలో బిజెపి జెండాను ఆవిష్కరిస్తున్న బండి సంజయ్‌కుమార్

# ఘనంగా నాగుల పంచమి వేడుకలు




నాగుల పంచమి సందర్భంగా పూజలు చేస్తున్న మహిళాలు

**శంషాబాద్ ఆగస్టు 2,ప్రభాతవార్త :**

నాగుల పంచమి పండుగను ఘాన్సీమియా గూడ ,తొండుపల్లి శంషాబాద్ ,పెద్ద షాపూర్,మల్కారం ఉట్‌పల్లి,చిన్న గొల్లపల్లి ,చిన్న గోల్కొండ తదితర గ్రామాల్లో మహిళలు ఘనంగా జరుపుకున్నారు.ఘాన్సీమియాగూడ గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద ఉన్న పుట్ట వద్ద ఉదయం నుండి మహిళ భక్తులు పూజలు చేసి పుట్టలో పాలు సమరి ్పంచుకున్నారు.నాగుల పంచమి కోసం ఆలయ కమిటీ చైర్మన్ గుగ్గిళ్ల రామనాథం ముదిరాజ్ సర్పంచ్ దేవిక జగన్ గౌడ్,ఎంపిటిసి సభ్యులు పూసల పాటి యాదయ్య గౌడ్,పంచాయతీ సభ్యులు నీరటి నరేష్ ముదిరాజ్,సుమలత శ్రీనివాస్ గౌడ్,ఆలయ కమిటీ సభ్యులు ఆలయ పూజరులు శ్రీశైలం,మల్లిఖార్జున్ ఆలయ రికార్డ్ అసిస్టెంట్ మహిపాల్ యాదవ్ ప్రత్యేక పూజ ఏర్పాట్లు చేశారు.ఉట్‌పల్లి ,తుందుపల్లి ,కిషన్ గూడ,బస్తీలలో నాగ పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.స్థానిక కౌన్సిలర్ పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్,టిఆర్‌ఎస్ నాయకురాలు కొండ పద్మ పరమేశ్వర్ గౌడ్,మహిళలు పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు జోన్న పేలాలు పంచిపెట్టారు.

## పెద్దేముల్ మండలంలో

**పెద్దేముల్, ఆగస్టు 2, ప్రభాతవార్త:**

పెద్దేముల్ మండల పరిధిలోని ఆయా గ్రామాలలో మంగళవారం నాగుల పంచమి పండుగను వైభవంగా నిర్వహించారు. శ్రావణమాసంలో వచ్చె నాగుల పంచమి పండుగకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. నాగేంద్రుడికి అంకితం చేయబడిన ఈ పండుగను హిందువులు వైభవంగా జరుపుకుంటారు.నాగుల పంచమిని పురస్కరించుకొని మహిళలు, యువతులు, పిల్లలు పుట్ట దగ్గరకు వెళ్ళి ప్రదక్షిణలు నిర్వహించారు. పుట్టలో పాలు పోసి నైవేద్యాలు సమర్పించారు. పిల్ల పాపలను సల్లంగా చూడాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని నాగదేవతను వేడుకున్నారు. నాగుల పంచమి రోజున నాగదేవతను పూజించడం ద్వారా కష్టాలు తొలగి సుఖాలు ప్రాప్తిస్తాయని భక్తుల నమ్మకం. ఒకరికొకరు నాగుల పంచమి పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటు పిండివంటలు ఆరగించారు.


పెద్దేముల్‌లో పుట్ట వద్ద పూజలు నిర్వహిస్తున్న మహిళాలు

# పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు

**కీసర,ఆగస్టు2,ప్రభాతవార్త:**

టీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలే పట్టు కొమ్మలని రాష్ట్ర కార్మిఖ శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు.కీసరలోని లలిత ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం మండల స్థాయి నాయకులకు,కార్యకర్తల పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది.నాయకులకు,కార్యకర్తలకు మంత్రి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ టీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు సంక్షేమ పధకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానన్నారు.రాబోయే శాసనసభ ఎన్నికల్లో టీఆర్‌ఎస్ పార్టీ గెలవడం ఖాయమన్నారు.సమావేశం జరుగుతుండగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంలో గడపగడపకు కార్యక్రమం ఎవరిని అడిగి నిర్వహిస్తున్నారని మంత్రిని సూటిగా అడిగారు.పార్టీ ఎవరి సొత్తు కాదని పార్టీ ఏమి చెబితే అదే చేయాలని ఇష్టం వచ్చినట్లు చేస్తే పార్టీలో నడువదన్నారు.మేడ్చల్ నియోజకవర్గంలో ఏ కార్యక్రమాలు జరిగినా తనకు ఎందు కు చెప్పడం లేదని మంత్రిని నిలదీశారు.తన సొంత గ్రామమైన ప్రతాపసింగారంలో ఏ కార్యక్రమం జరిగినా చెప్పకం పోవదం విడ్డూరంగా ఉందన్నారు.ఈ విషయమై త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తనాన్నరు. నియోజకవర్గంలో మంత్రి ఒంటెద్దు పోవద్దని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నారెడ్డి నందారెడ్డి,జడ్పి వైస్ చైర్మన్ వెంకటేష్,ఎంపిపి ఇందిర లక్ష్మీనారాయణ,సర్పంచ్‌లు నాయకపు మాధురి,ఆకిటి మహేందర్‌రెడ్డి,కౌకుట్ల గోపాల్‌రెడ్డి,తుంగ ధర్మేందర్,పుట్ట రాజు ముదిరాజు,ఎంపిటిసిలు పండుగ కవిత శశికాంత్, నారాయణశర్మ వెంకటేష్,పిఏసిఎస్ చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి,ఉపసర్పంచ్ తటాకం లక్ష్మణశర్మ,నాయకులు భద్రారెడ్డి,దయాకర్‌రెడ్డి,సంజీవరెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


టీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి

## 6న నిరుద్యోగ యువతకు ఎంపిడిఓ కార్యాలయంలో జాబ్ మేళా

**-ఎంపిపి,ఎంపిడిఓ**

**శామీర్‌పేట, ఆగస్టు 2, ప్రభాతవార్త**

ఈ నెల 6వ తేదీన శామీర్‌పేట ఎంపిడిఓ కార్యాలయంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించటానికి జాబ్ మేళా కార్యక్రమం ఉంటుందని ఆసక్తి ఉన్న వారు పాల్గొనాలని శామీర్‌పేట ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, ఎంపిడిఓ జి.వాణి లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిఆర్‌డిఓ ఆధ్వర్యంలో శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయం వద్ద జాబ్ మేళా జరుగుతున్నందున నిరుద్యోగ యువతీ,యువకులు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, (ఇజిఎంఎం),డిడియుజికెవై కార్యక్రమం ద్వారా అర్హత, ఆసక్తి గల యువతకు ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించటానికి జాబ్ మేళా జరుగుతుందని, ఆసక్తి గల వారు పాల్గొనాలని వారు సూచించారు. ఫార్మా, సేల్స్,మార్కెటింగ్, రవాణా, ఆటోమొబైల్స్, సెక్యూరిటీ అండ్ హౌస్, కీపింగ్ రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించబడుతుందన్నారు. జాబ్ మేళాకు సంబంధించి వివరాలకు జిల్లా జాబ్ మేనేజర్ డిఆర్‌డిఎ ఫోన్ నెంబరు 6281739511ను జాబ్ మేళా వివరాల గురించి సంప్రదించవచ్చని వారు అన్నారు.

# జవహర్‌నగర్ డంపింగ్‌యార్డును వెంటనే ఎత్తివేయాలి

**కీసర,ఆగస్టు2,ప్రభాతవార్త:**

జవహర్‌నగర్ చెత్త డంపింగ్‌యార్డును వెంటనే తరలించాలని దమ్మాయిగూడ మున్సిపల్ పట్టణ ప్రజలు మంగళవారం ధర్నాకు దిగారు.ధర్నాలో మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్,వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి,కౌన్సిలర్లు,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ సింగిరెడ్డి హరివర్దన్‌రెడ్డిలు పాల్గొన్నారు.డంపింగ్‌యార్డు నుండి వ్యర్ద జలాలను దిగువకు వదలడంతో పట్టణంలోని అంజనాద్రి కాలనీ,ఎంఎల్‌ఆర్ కాలనీ, హరిహర ఎన్‌క్లేవ్,సాయి శ్రీనివాసనగర్,వివిఎస్‌ఎస్‌హోం,ఎల్‌ఎస్‌ఆర్ కాలనీలు దుర్గంధంగా మారాయి.దీంతో కాలనీ ప్రజలు ప్రధాన చౌరాస్తాలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద బైఠాయించి డంపింగ్‌యార్డు నిర్వహిస్తున్న రాంకీ సంస్థకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఇటీవల మంత్రి మల్లారెడ్డి డంపింగ్‌యార్డు సమస్యపై స్థానిక మున్సిపాలిటీల ప్రజాప్రతినిధులతో కలిసి రాంకీ,జీహెచ్‌ఎంసి అధికారులతో చర్చించిన ఫలితం లేకుండా పోయిందని వాపోయారు.డంపింగ్‌యార్డు వల్ల కాలనీలు మొత్తం సర్వ నాశనం అయితున్నాయని అన్నారు.చెత్త డంపింగ్‌యార్డు కారణంగా దుర్వాసనతో ప్రజలకు విష జ్వరాలు వస్తున్నా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.దీనికి తోటు వయర్ద జలాలు వచ్చి చేరడంతో కాలనీలు దుర్గంధభరితంగా మారాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల కురిసిన వర్షాలకు డంపింగ్ యార్డు నుండి వస్తున్న మురుగు ఇండ్లల్లోకి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.జీహెచ్‌ఎంసి కమీషనర్ వచ్చి సమస్యను పరిష్కరించేది లేదన్నారు. ధర్నా చేస్తున్న మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్,కౌన్సిలర్లను,అఖిల పక్షం నాయకులను జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కి తరలించి అనంతరం విడిచి పెట్టారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వసుపతి రమేష్‌గౌడ్,ముప్పు శ్రీలత రామారావు,పండాల అనురాధ యాదగిరిగౌడ్,సంపనబోలు స్వప్న హరిగౌడ్,కొత్త సురేఖ భాస్కర్‌గౌడ్,కొత్త హేమలత శ్రీనివాస్‌గౌడ్,మంగళపురి వెంకటేష్,పావని నరహరిరెడ్డి,కో ఆప్షన్ సభ్యులు మహిదా ఖజామియా తదితరులు పాల్గొన్నారు.

**డంపింగ్‌యార్డు వల్ల పట్టణ ప్రజలకు విషజ్వరాలు:**

జవహర్‌నగర్ చెత్త డంపింగ్ యార్డు వలన దమ్మాయిగూడ మున్సిపల్ పట్టణ ప్రజలకు విష జ్వరాలు వస్తున్నాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు.మంగళవారం కీసరలో నిర్వహించిన మండల కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుండి జవహర్‌నగర్ డంపింగ్‌యార్డు కొరకు నెలకు 11 కోట్ల రూపాయలను రాంకీ సంస్దకు ఇస్తున్నామని అయినా వాళ్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు.వారం రోజుల క్రితమే నాగారం,దమ్మాయిగూడ,జవహర్‌నగర్ మున్సిపల్ చైర్మన్‌లతో కలిసి రాంకీ సంస్దతో మాట్లాడామని అయినా వాళ్లు మురుగు నీటిని వదులుతున్నారని అన్నారు.మురుగు నీరు వలన పిల్లలకు బొబ్బలు వచ్చి విష జ్వరాలు వస్తున్నాయని తెలిపారు.ఈ సమస్యలను వెంటనే మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.


జవహర్‌నగర్ చెత్త డంపింగ్‌యార్డును తరలించాలని ధర్నా చేస్తున్న పట్టణ ప్రజలు

## బాల్‌రాజ్ అన్నా ఆరోగ్యం ఏలా ఉంది

**-చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం పలుకరింపు**



**చేవెళ్ల, ఆగస్టు 2, ప్రభాతవార్త**

బాల్‌రాజ్ అన్న అరోగ్యం ఏలా ఉంది.. ఏలాం ఉన్నావ్ అంటూ చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం పలుకరించారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రం లోని విజయ హసుపత్రిలో అనోరోగ్యంతో చికిత్స పోందుతున్న చేవెళ్ల మాజీ ఎంపిపి మంగళి బాల్‌రాజ్‌ను చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం పరమర్శించారు. అందరూ ఏలా ఉన్నారు.. ఎం చేస్తున్నారంటూ అప్యాయంగా ప్రతి ఒక్కరిని పలుకరించారు. చేవెళ్ల మాజీ ఎమ్మెల్యేకెఎస్ రత్నం చేవెళ్లకు వచ్చారని తెలువడంతో మండలంలోని నేతలందరూ ప్రతి ఒక్కరు వచ్చి కలిసి, ఎమ్మెల్యే కోనసాగిన కాలంలో చేసిన పనులను గుర్తుకు చేసుకున్నారు. ప్రతి ఒక్క నాయకున్ని పెరు పెరున ఎంతో అప్యాయంగా పలుకరిస్తూ బాగోగులను అడిగి తెలుసుకున్నారు. రత్నం అన్నా ఈ సారి ఎమ్మెల్యేవు నీవే అన్నా.. అంటూ మండలంలోని నేతలంతా ఎదురు పలుకరించారు. దీంతో మాజీ ఎమేల్యే రత్నం చిరునవ్వు నవ్వి అంతా కాలమే నిర్ణయిస్తూందంటూ, పార్టీ అదిష్టానం నిర్ణయంకు కట్టుబడి ఉన్నానంటూ సమాదానం చేప్పినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బాల్‌రాజ్, రావులపల్లి మాజీ సర్పంచ్ రాంచంద్రయ్యగౌడ్, మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్‌లు మానిక్యరెడ్డి, బెగరి నర్సింలు, సీనియర్ నాయకులు వనం మహేందర్‌రెడ్డి, ఎండి ఆలీ, నాగేశ్వర్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ యాదగిరి తదితరులున్నారు.

## పథకాల పేరుతో ప్రజలనెత్తిన శఠగోపం

**-బిఎస్పి ఇంటింటి ప్రచారంలో ఇంచార్జీ ఎర్రోళ్ల జగన్**

**నందిగామ ఆగస్టు 2,ప్రభాతవార్త :** ఆచరణ సాధ్యం కాని హామీలు,పథకాల పేరుతో సిఎం కెసిఆర్ ప్రభుత్వం ప్రజలనెత్తిన శఠగోపం పెట్టిందని నందిగామ మండల బిఎస్పీ పార్టీ ఇంచార్జీ ఎర్రోళ్ల జగన్ ఆరోపించారు.నందిగామ మండల కేంద్రంలో సోమవారం రాత్రి బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ....కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు డిజిల్,పెట్రోల్ ధరలు,నిత్యవసర వస్తుధరలు పెంచి సామాన్యులపై మోయలేని భారం మోపారన్నారు.బహుజనులకు రాజ్యాధికరం బిఎస్పీ ద్వారనే సాధ్యమన్నారు.దళితుల ఆరాధ్యదైవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో బిఎస్పీ పార్టీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపడానికి వచ్చారని గుర్తు చేశారు.ఓట్లు మనవి సీట్లు వారివా ఎన్నాళ్లీ వివక్షత,దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం దళిత బహుజనులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు.బంగారు తెలంగాణ రాష్ట్రం పేరుతో అప్పుల తెలంగాణగా,బాధల తెలంగాణగా,ఆత్మహత్యల తెలంగాణగా మార్చారని విమర్శించారు.మన బాధలు గుర్తించి కష్టాలు,కన్నీళ్లు,తుడిచి మనకు వెన్నుదన్నుగా నిలిచే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు అండగా నిలిచి బిఎస్పీ పార్టీని భారీ మోజార్టీతో గెలిపించుకుందామన్నారు.బిఎస్పీ పార్టీ నాయకులు చెపట్టిన ఇంటింటి ప్రచార యాత్ర ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది.జగన్ వెంట బిఎస్పీ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



పశువులకు పరీక్షలు నిర్వహిస్తున్న పశు వైద్యాధికారులు

**యాచారం, ఆగస్టు 2 ప్రభాతవార్త**

మండలంలోని నజ్జిద్ సింగారం గ్రామంలో మంగళవారం మండల పశు వైద్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 62 పశువులకు గర్భకోశ వ్యాధిని గుర్తించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు మండల పశు వైద్యాధికారి వనజ కుమారి తెలిపారు. ఉచిత పశు వైద్య శిబిరాలను పశు పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వరప్రసాద్‌రెడ్డి, డాక్టర్ కిరణ్‌కుమార్, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ పశు వైద్యాధికారి శంకర్, మండల సిబ్బంది పాల్గొన్నారు.

## రక్షిత కౌలుదారుల భూ సాధన కమిటీ ఎన్నిక



కౌలు రైతులతో వ్యకాస జిల్లా అధ్యక్షుడు అంజయ్య

**యాచారం, ఆగస్టు 2 ప్రభాతవార్త**

మండల పరిధిలోని తాటిపర్తి గ్రామంలో మంగళవారం కౌలు రైతుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రక్షిత కౌలుదారుల భూ సాధన కమిటీని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి. అంజయ్య అధ్యక్షతన ఎను న్నకున్నారు. గౌరవ అధ్యక్షులుగా దూస రమేష్, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కొప్పు జ్యోతి, జోగు రాములు, ఉపాధ్యక్షులుగా సిహెచ్. బుగ్గరాములు, సహాయ కార్యదర్శిగా చిట్టిమల్ల రాములమ్మ, సభ్యులుగా కృష్ణయ్య, శశికళ, సత_మ్మ, సత్తయ్య, గణేష్, జంగయ్య, శ్రీరాములు లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ సింగారం రెవిన్యూ పరిధిలో ఉన్న నాలుగు గ్రామాల్లో ఉన్న 1400 ఎకరాల భూమిని మూడు తరాల నుండి సాగు చేస్తున్న రక్షిత కౌలుదారులకు పట్టాలు సాధించడం కోసం లక్ష్యంగా కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదే విధంగా అన్ని గ్రామాల్లో కమిటీలు వేసి భూముల సాధనే లక్ష్యంగా పనిచేస్తూ భూ ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నారయ్య, జంగయ్య, యాదమ్మ, పి. యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన తోట

**ఆమనగల్లు, జులై02, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండల కేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు గోరటి జంగయ్య కుటుంబసభ్యులను మంగళవారం ఆమనగల్లు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట గిరియాదవ్ పరామర్శించారు. గోరటి జంగయ్య సతీమణి గోరటి నర్సమ్మ ఆదివారం మృతి చెందడంతో గిరియాదవ్ స్థానిక టిఆర్ఎస్ నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబసభ్యులు మాజీ సర్పంచ్ గోరటి యాదయ్య, ప్రస్తుత కౌన్సిలర్ గోరటి నర్సింహ్మా,రాంచంద్రయ్య,గోరటి శ్రీనుతోపాటు ఇతర కుటుంబ సభ్యులను కలుసుకుని తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. గోరటి నర్సమ్మ కుటుంబం చేస్తున్న ప్రజా సేవలను ఆయన కొనియాడారు. తోట గిరియాదవ్ వెంట చుక్క నిరంజన్‌గౌడ్, కమటం వెంకటయ్య, గుత్తి బాలస్వామి, జయరాంనాయక్, మల్లేశ్‌నాయక్, రఫి, కాలె మల్లయ్య తదితరులు ఉన్నారు.



గోరటి కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న తోట గిరియాదవ్

# రైతులకు బాసటగా నిలిచేది కాంగ్రెస్ పార్టీనే

**-టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి**

**షాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త :**

దేశానికి వెన్నెముక అయిన రైతన్నకు బాసటగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ముద్దెంగూడ గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఇచ్చిన డిక్లరేషన్ రైతుల జీవితాల్లో వెలుగులు నింపేందుకేనని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 30రోజుల్లో ఏకకాలంలో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, భూమిున్న రైతులతో పాటు కౌలు రైతులకు ఏడాదికి ఎకరాకు రూ.15వేలు, భూమిలేని ఉపాధిహామీ కూలీలకు ప్రతి ఏడాదికి రూ.15వేలు ఇస్తామన్నారు. ధరణి పోర్టల్ రద్దు చేసి కొత్త రెవెన్యూ వ్యవస్థ తీసుకువచ్చి ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ రైతురాజ్యం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో నియంతపాలన సాగుతుందని, నిత్యావసర సరుకుల ధరలు బగ్గుమంటున్నాయని అదుపు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. విద్యుత్, బస్సు చార్జీలు ధరలు పెంచి నిరుపేదల నడ్డి విరుస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీతోనే అందరికి సరైన న్యాయం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి కుమ్మరి చెన్నయ్య, సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, బీసీసెల్ మండల అధ్యక్షులు చంద్రయ్య, నాయకులు వెంకట్‌రెడ్డి, శేఖర్, రాజేందర్, ఖుద్దూస్, రవీందర్‌నాయక్, జిట్టె శ్రీనివాస్, కూరకుమార్, ఒగ్గు మల్లేష్, రవి, గౌరీశ్వర్, కృష్ణ, తుల్చయ్య, హనుమంతు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.



రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతున్న మధుసూదన్‌రెడ్డి

**ఫ్లెక్సీలు చించివేయడం సిగ్గుచేటు....**

**-టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి....**

ముద్దెంగూడలో రచ్చబండ కార్యక్రమానికి వెళుతుంటే గ్రామానికి చెందిన కొందరు టీఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పతాగి వచ్చి పార్టీ ఫ్లెక్సీలు చించివేసి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై దురాష్టలాడుతూ దాడిచేయడం దారుణమన్నారు. టీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తున్నారన్నారు. టీఆర్ఎస్ పార్టీ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని షాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలి : ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి



మహిళలకు చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

**దోమ.ఆగష్టు 2 ప్రభాతవార్త :**

మహిళలు అన్ని రంగాల్లో అబివృద్ధి చెందుటకు ముందుకు రావాలని పర్గి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని మహిళాసమైఖ్య సంఘం 16వ వార్షిక మహసభ సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళలు మరింత అబివృద్ధి చెందవలసిన అవసరం ఉన్నదని అన్నారు.ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో అబివృద్ధి చెందుటకు విరివిగా రుణాలు అందించడం జరిగిందని తెలిపారు.మండలంలోని మహిళ సంఘాలకు 2 కోట్లలోన్లు రావడంతో ఆయన చేతుల మీదుగా చెక్కును అందజేశారు.మహిళ సంఘాల రుణాలు అందరు సద్వినియోగం చేసుకొని అబివృద్ధి చెందాలనికోరారు. నియెజకవర్గంలోని మహిళ సంఘాలద్వారా ఏర్పాటు చేసుకున్న వానిజ్యా కేంద్రాలు విజయవంతంగా నడుస్తున్నాయని తెలిపారు.కుల్కచర్లలో బ్యాంక్ సర్విసు సెంటరును కూడా ఏర్పాటు చేసుకున్నారని.మహిళలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సహాయసహకారం అందిస్తామని తెలిపారు.మహిళ సమాఖ్యసంఘం ద్వారా ఏర్పాటు చేసిన సహపంక్తి భోజనంలో మహిళలతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలోడిఆర్‌డివో పిడి కృష్ణన్,ఎంపీపి అనసూయ,జెడ్పీటీసి నాగిరెడ్డి,వైస్‌ఎంపీపి మల్లేశం,దోమ గ్రామసర్పంచ్ రాజిరెడ్డి,దోమఎంపీటీసీ అనితాయాదయ్యగౌడ్,పర్గి మార్కెట్‌కమిటి మాజి చైర్మెన్ ఆంజనేయులు,మహిళలు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా పని చేయాలి : వీర్లపల్లి శంకర్

**కొందుర్గు, ఆగస్టు 2, (ప్రభాతవార్త) :**

ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తూ పార్టీని పటిష్టం చేయటానికి ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. మంగళవారంర ఆయన మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి అధ్యక్షతన మండల పరిధిలోని ముట్పూరు, బైరంపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై అదనపు పన్నులను విధించుటముతో సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ తల్లి లాంటిదని ఉద్యోగులను, నిరుద్యోగులతో పాటు అన్ని వర్గాల, మతాల ప్రజలను సమానంగా చూసుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బస్సు, విద్యుత్, రిజిస్ట్రేషన్ ఛార్జీలను పెంచిందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన డీజిల్, పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో టీఆర్ఎస్, బీజేపీ పార్టీలను ఓడించేందుకు ప్రజలను చైతన్యం చేయాలని ఆయన కార్యకర్తలకు సూచించారు.

**వీఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కారించాలి.**



సమావేశంలో మాట్లాడుతున్న శంకర్

గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మె శిబిరాన్ని మంగళవారం వీర్లపల్లి శంకర్ సందర్శించి సంఘీభావం ప్రకటించారు. సమస్యలను పరిష్కారం చేయకపోతే వారికి మద్దతుగా ప్రభుత్వంపై పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జితేందర్‌రెడ్డి, అంజిరెడ్డి, గోవర్ధన్‌గౌడ్, శ్రీనివాస్, బోరిగ నరేందర్, రాంచంద్రయ్య, రమేష్, బ్యాగరి రవీందర్, కొయ్యల నర్సింలు, చంద్రయ్య, సీతారాం, హమీద్, ఆనంద్‌రెడ్డి, అజ్మత్, మల్లేష్, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్‌కు ధీటుగా ఆంగ్ల మాధ్యమం



ఆంగ్ల భోదన చేస్తున్న ఉపాధ్యాయులు గణేష్

**యాచారం, ఆగస్టు 2 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఆంగ్ల మాధ్యమంలో భోదనలకు శ్రీకారం చుట్టిన సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు చురకైన పద్దతిలో భోదనలు చేపడుతున్నారు. మండల పరిధిలోని నజ్జిక్ సింగారం గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు సవాలుగా తీసుకుని ఆంగ్ల మాధ్యమంలో భోదన చేపడుతున్నారు. దాతల సాయంతో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, షూస్ అందజేశారు. ప్రభుత్వం అరొకర సౌకర్యాలు కల్పించినా భోదనలో ఎక్కడా తగ్గేది లేదు అన్నట్లుగా ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ప్రభుత్వం సౌకరా ్యలు కల్పిస్తే ఉత్తమ ఫలితాలు సాధిస్తామని ఉపాధ్యాయులు కోరారు. పాఠ్య పుస్తకాల పంపిణీలో చాలా జాప్యం జరిగిందన్నారు. విద్యార్థుల సంఖ్య పెంచేందుకు తమ వంతు కృషి ఉంటుందని గతంతో పోలిస్తే నేడు మెరుగైన సంఖ్య ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులందరూ సహకరించాలని కోరారు.

## లంబాడీ యువజన సంఘం ఎన్నిక

**మొయినాబాద్ ఆగస్టు 2, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండలంలోని హిమాయత్‌నగర్ గ్రామంలో నూతనంగా లంబాడీ యువజన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. దేశంలోనే అత్యంత దారిద్రరేఖకు దిగువ ఉన్న ఏకైక సామాజిక వర్గం లంబాడీలదేనని ప్రభుత్వం లంబాడీలు ఆర్థికంగా ఎదుగడానికి ప్రోత్సహించాలని అన్ని రంగాల్లో లంబాడీలు ముందు వరుసలో ఉండాలని మంగళవారం మండలంలోని హిమాయత్‌నగర్ గ్రామంలో సేవాలాల్ లంబాడీ యువజన సంఘం నూతన అధ్యక్షుడు కొర్ర లక్ష్మణ్ నాయక్ అన్నారు. సోమవారం హిమయత్‌నగర్ గ్రామంలో సేవాలాల్ లంబాడి నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసి కొర్ర లక్ష్మణ్‌ను ఏక గ్రీవంగా ఎనుకున్నారు, ఈ సందర్భంగా లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ లంబాడీలను ఆర్థికంగా ప్రభుత్వం ప్రోత్సహించాలని, సబ్సిడి రుణాలను అందించాలని, సమాజంలో అంబాడీలు అన్నిరంగాల్లో ముందుండాలంటే లంబాడీలందరు ఏకతాటిపైకి రావాలని పలిలుపునిచ్చారు, ఈ సందర్భంగా నూతన కార్యవర్గంలో ఉపాధ్యాక్షునిగా పవన్ నాయక్ ను ఎన్నుకోగా వారిని సంఘం సభ్యులు సన్మాణం చేశారు, ఈ కార్యక్రమంలో గోపాల్ నాయక్, చందునాయక్, కుమార్ నాయక్, రాజునాయక్, బాబునాయక్, నగేష్, శ్రీను, ఈనంద్, వెంకయ్య, పాండు నాయక్‌లు పాల్గొన్నారు,



## పోచమ్మ, మైసమ్మ దేవతల విగ్రహాల ప్రతిష్ఠ

**కొందుర్గు, ఆగస్టు 2, (ప్రభాతవార్త) :**

వేద మంత్రాల మధ్య సంప్రదాయ పద్దతిలో మండల పరిధిలోని పులుసు మామిడి గ్రామంలో నూతనంగా పోచమ్మ, మైసమ్మ దేవతలను ప్రతిష్టించారు. గ్రామంలో మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాని నిర్వహించారు. సాయంత్రం మహిళలు దేవాలయాలకు బోనాల సమూహంగా వెళ్లి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి షరీఫాజహంగీర్, పంచాయతీ కార్యదర్శి, సభ్యులు, యువకులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వినూత్న రీతిలో విఆర్‌ఏల నిరసన



చాయ్ అమ్ముతున్న విఆర్‌ఏలు.

**కొడంగల్,ఆగస్టు2ప్రభాతవార్త :** కొడంగల్ మండల కేంద్రంలో విఆర్ఏలు వినూత్న రీతిలో నిరసన తెలియజేశారు.తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత వారం రోజుల నుండి తమ విధులకు దూరంగా ఉంటూ తమ నిరసననను తెలియజేస్తున్నారు.మంగళవారం కొడంగల్ మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యలయాలలో చాయ్ విక్రయిస్తు తమ నిరసనను తెలియజేశారు.ప్రభుత్వం తమ డిమాడ్లను అమలు చేసేవరకు తమ నిరసన కొనసాగుతుందని అన్నారు.కార్యక్రమంలో విఆర్ఏ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఆకుపచ్చ పీర్జాదిగూడను నిర్మిద్దాం

**-కార్పొరేటర్ బండారి మంజులు రవీందర్**



మేడిపల్లి 15వ డివిజన్‌లో ఇంటింటికి మొక్కలు పంపిణి చేస్తున్న కార్పొరేటర్ బండారి మంజుల రవీందర్

**మేడిపల్లి, ఆగస్టు 02 ప్రభాతవార్త:**

ప్రతీ ఇంటా మొక్కలు నాటి ఆకుపచ్చ పీర్జాదిగూడ నిర్మాణంలో భాగస్వాములు కావాలని 15వ డివిజన్ కార్పొరేటర్ బండారి మంజుల రవీందర్ పేర్కొన్నారు. 8వ విడత హరితహారం కార్యక్రమంలో భాగంగా మంగళవారం పీర్జాదిగూడ నగర 15వ డివిజన్‌లోని ప్రతీ ఇంటికి 6 మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ..మొక్కలు అందజేస్తూ..హరితహారం ఆవశ్యకతను వారికి తెలియజేశారు. అనంతరం కార్పొరేటర్ బండారి మంజుల రవీందర్ మాట్లాడుతూ..పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ప్రతీ ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారి రవీందర్, డివిజన్ ప్రతినిధులు ఏవి రమణారెడ్డి, దంతూరి వెంకటేష్‌గౌడ్, సంఘపాక సుధాకర్, యూత్ అధ్యక్షుడు బత్తిని సుమిత్‌పాల్‌రెడ్డి, మహిళలు, కాలనీవాసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన ఎంపిపి



పంటలను పరిశీలిస్తున్న ఎంపిపి,అధికారులు

**తలకొండపల్లి ఆగస్టు2,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ క్షేత్రాలను ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్ వ్యవసాయ అధికారి రాజుతో కలిసి పర్యటించారు.తలకొండపల్లిలో పోతుగంటి పెంటమ్మ,పోతుగంటి యాదమ్మ,పత్తి మొక్క జోన్న టమాట వంకాయ వరి, పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈ సంవత్సరం వాన కాలంలో పత్తి 8300 ఎకరాలలో మొక్కజోన్న 7600 ఎకరాలలో కంది 500 ఎకరాలు,జోన్న 250 ఎకరాలలో సాగు చేయడం జరిగిందని పత్తి మొక్కజోన్న పంటలో వర్షాలకు కురిచిన నీటిని తీసివేయాలి చీడ పీడల నుంచి తగు యజమాన్య పద్ధతుల పాటించి పంటలను రక్షించుకోవాలని ఎంపిపి రైతులకు సూచించారు.అలాగే గత రెండు సంవత్సరాలుగా భారీ వర్షాలు కారణంగా మండలంలో ఎంతో మంది రైతులకు వందల ఎకరాలలో పంటనష్టం జరిగింది.కానీ ఇప్పటికి రైతులకు ప్రభుత్వం ఒక్క రూపాయయి కూడా ఇచ్చిన పాపాన పోలేదు.ప్రభుత్వంలో ఉన్న నాయకులు వచ్చి చూసి వెళ్లడమే తప్ప రైతులకు ఎలాంటి న్యాయం జరగలేదు.కాబట్టి ఇప్పటికైనా నష్టపోయిన రైతులను గుర్తించి వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు నికిత,విజయ్,శ్రీనాథ్,తదితరులు పాల్గొన్నారు.

## మండల సమాఖ్య నూతన కమిటీ ఎన్నిక



నూతన కమిటీ చే ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఎంపీడీఓ

**కొందుర్గు, ఆగస్టు 2, (ప్రభాతవార్త) :**

మండల నూతన మండల సమాఖ్య కార్యవర్గం మంగళవారం ఏక గ్రీవంగా ఎన్నుకున్నారని ఏపీఎం జయమాలిని తెలిపారు. అధ్యక్షురాలుగా సంగీత (విశ్వనాథ్‌పూర్), కార్యదర్శిగా వీరమణి (పర్వతాపూర్), కోశాధికారిగా అపర్ణ (కొందుర్గు), ఉపాధ్యక్షురాలుగా సత్యమ్మ (ముట్పూర్), సహాయ కార్యదర్శిగా పార్వతమ్మ ( ఉత్తరాశిపల్లి)లకు సమాఖ్య సభ్యులుగా ఎన్నుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అంజనేయులు, ఐకేపీ సిబ్బంది, గ్రామ సమాఖ్య సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**తలకొండపల్లి ఆగస్టు3,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామానికి చెందిన తిరుమలయ్య అనారోగ్యంతో మరణించారు.ఈ విషయం ఎంపిటిసి జోగు రమేష్ ద్వారా తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 3వేల రూపాయలను ఆర్థిక సాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జోగు రమేష్ ,జోగు రామచంద్రయ్య,నాయకులు పాల్గొన్నారు.

**అనంతరాములుకు నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు**

**తలకొండపల్లి ఆగస్టు 2,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండలానికి చెందిన సీనియర్ నాయకులు వీరేషం తండ్రి అనంతరాములు చనిపోవడంతో విషయం తెలుసుకున్న ప్రజాప్రతినిధులు నివాళులర్పించారు. అనంతరాములు మృతదేహానికి ఎమ్మెల్సీ కసిరెడ్డి,నారాయణరెడ్డి,జడ్పిటిసి ఉప్పల వెంకటేష్, ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్,తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు

## రూ.15కోట్ల నిధుల కేటాయింపుపై హర్షం



ఆమనగల్లులో సి.ఎం కెసిఆర్, ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న టిఆర్ఎస్ నాయకులు

**ఆమనగల్లు, జులై02, ప్రభాతవార్త:**

ఆమనగల్లు మున్సిపాలిటీకి రూ.15కోట్లు నిధులు మంజూరు చేయడం హర్షనీయమని మున్సిపాలిటీ టిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ నేనావత్ పత్యానాయక్ అన్నారు. 15కోట్ల ప్రత్యేక నిధులతో మున్సిపాలిటీ మరింతగా అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. టియుఎఫ్ఐడిసి ద్వారా రుణరూపంలో ఆమనగల్లు మున్సిపాలిటీకి 15కోట్లు మంజూరైన విషయం కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ తెలిపిన విషయం పాఠకులకు విధితమే. ఈమేరకు మంగళవారం నేనావత్ పత్యానాయక్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ శ్రేణులు సంబురాలు నిర్వహించారు. రాజీవ్ చౌరస్తాలో ఏఎంసి వైస్ చైర్మన్ తోట గిరియాదవ్‌తో కలిసి ముఖ్యమంత్రి కెసిఆర్, కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం బాణాసంచా కాల్చి తెరాస సర్కారుకు అనుకూలంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో అధికార పార్టీ శ్రేణులు సురమళ్ళ సుభాష్, చుక్క నిరంజన్‌గౌడ్, ఎంగలి రఘు, పంతునాయక్, వస్పుల సాయిలు, పత్యానాయక్, యాదయ్య, గుత్తి బాలస్వామి, జయరాంనాయక్, రాములు, అప్పంశ్రీను, పూసలి భాస్కర్, దోనాదుల కుమార్, పూసలి సత్యం, విఠాయిపల్లి రమేశ్, దేరంగుల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల మైనార్టీ అధ్యక్షుడిగా మహ్మద్ వాజీద్

**-గ్రామ స్థాయిలో పార్టీని మరింతగా బలోపేతనం చేయాలి**

**-డిసిసి మాజీ అధ్యక్షుడు పడాల వెంకట్‌స్వామి పిలుపు**

**చేవెళ్ళ, ఆగస్టు 2, ప్రభాతవార్త**

చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడుగా మహ్మద్ వాజీద్‌ను ఎంపిక చేశామని డిసిసి మాజీ అధ్యక్షుడు పడాల వెంకట్‌స్వామి తెలిపారు. చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ మైనారిటి కమిటిని ఎన్నుకున్నామని, పూర్తి స్థాయిలో మైనారిటిలు కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయిలో బలో పేతనం చేయాలని డిసిసి మాజీ అధ్యక్షుడు పడాల వెంకట్‌స్వామి సూచించారు. నూతనంగా ఎంపికైన మైనారిటి కమిటిని మంగళవారం చేవెళ్ల అతథి గృహంలో పూలమాలతో,శాలువాలతో సన్మానించారు.మైనారిటి మండల కమిటి ఉపాధ్యక్షులుగా చాంద్‌పాషా, వాహిద్, ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ ఫరూక్, కార్యదర్శిగా ఖదీర్, సహయ కార్యదర్శులుగా హమద్ షరీఫ్, ఎండి ఫయాస్, ట్రెజరర్‌గా మహ్మద్ ఖలీల్, కార్యవర్గ సభ్యులుగా ఖలీద్, తాజ్, అహ్మద్ జానీ, ఎండి రషీద్‌లను ఎంపిక చేశామన్నారు. పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం అధ్యక్షుడు దేవర వెంకట్‌రెడ్డి, ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం నాయకుడు సున్నపు వసంతం, పిసిసి కార్యదర్శులు జనార్దన్‌రెడ్డి,శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్‌గౌడ్, సర్పంచుల సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు మదుసూదన్ గుప్తా, సీనియర్ నాయకుల పడాల ప్రభాకర్, పెంటయ్య, పాండు, పడాల రాములు, యాలాల మహేశ్వర్‌రెడ్డి,యూత్ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.



నూతనంగా ఎన్నికైన చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ మైనారిటి కమిటిని సన్మానిస్తున్న డిసిసి మాజీ అధ్యక్షుడు పడాల వెంకట్‌స్వామి

## గిరిజన తండాలో సంబరాలు



**చౌడపూర్ ఆగస్టు2,ప్రభాతవార్త :** భారత నూతన రాష్ట్రపతిగా గిరిజన జాతికి చెందిన తొలి మహిళ ఎంపిక కావడం సంతోషకరమని మండల బిజెపి అధ్యక్షుడు బందయ్య అన్నారు.వారు మాట్లాడుతూ...గిరిజన ముద్దు బిడ్డగా ద్రౌపది ముర్ము తొలి గిరిజన మహిళా రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మండల పరిధిలోని గిరిజన తండాల్లో సంబరాలు జరుపుతూ.. బిజెపి కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేశామన్నారు.మండల పరిధిలోని మక్త వెంకటాపూర్ తండా, కొత్తపల్లి తండాలలో గిరిజనులకు స్వీట్లు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు,ఎస్టీ మోర్చా అధ్యక్షురాలు కవిత,యువ మోర్చా అధ్యక్షుడు శరత్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మాసయ్య,భరత్, సునీల్,వేణు,నరేష్, రాఘవేంద్ర,ప్రకాష్,బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వంటగది లేక వర్షంలో నానుతూ..

- వర్షం వచ్చినా ఎండ తగిలినా తప్పదు
- వంటగది నిర్మిస్తే బాగుంటుంది



పాఠశాల ప్రాంగణం గోడల మధ్య మధ్యాహ్న భోజనం వండుతున్న మహిళ

**బషీరాబాద్,ఆగష్టు 02,ప్రభాతవార్త:** పాఠశాల పిల్లలకు మధ్యాహ్న భోజనం వండేందుకు వర్షంలో నానా తంటాలు పడుతున్న ఆమెను చూసి పాఠశాల సిబ్బంది చలించిపోతున్న సంఘటన వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల పరిధిలోని జలాల్ పూర్ గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలో చోటుచేసుకుంది.వంటగది లేక పాఠశాల గోడల మధ్య మధ్యాహ్న భోజనం వండుతూ ఆమె తన బాధను వార్తతో పంచుకుంది.ఈ సమస్యపై పలుమార్లు పాలకులకు,అధికారులకు విన్నవించిన ఫలితం లేదన్నారు.గతంలో తాండూర్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి గ్రామ పర్యటనకు రాగా ఈ విషయం తన దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.పాఠశాల సిబ్బంది సైతం వంటగది నిర్మాణానికి తమవంతు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.సంబంధిత అధికారులు వంటగది నిర్మాణానికి కృషి చేస్తే బాగుంటుందని పాఠశాల సిబ్బంది, వంట మనిషి అభిప్రాయపడుతున్నారు.

### ఓపెన్ టెన్త్,ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తు గడువు పెంపు

**బషీరాబాద్,ఆగష్టు 2,ప్రభాతవార్త:** ఓపెన్ స్కూల్ పదవ తరగతి మరియు ఇంటర్ ప్రవేశాల కొరకు దరఖాస్తూ గడువును ఆగష్టు14 వరకు పొడిగిస్తున్నట్లు బషీరాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల బషీరాబాద్.స్టడీసెంటర్ సమన్వయకర్త ఎస్.రవి ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు 10వ తరగతిలో ప్రవేశాల కోసం రికార్డు షీట్,జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు,ఒక ఫోటో, జత చేయాలన్నారు.ఇంటర్ ప్రవేశాల కోసం 10వ తరగతి మెమో, ఆధార్ కార్డు,కుల ధ్రువీకరణ పత్రం, ఒక ఫోటో జత చేయాలన్నారు. మరిన్ని వివరాల కోసం 9177400802 నంబరుపై ఫోన్ కాల్ ద్వారా సంప్రదించవచ్చున్నారు.

## ఇంటి మీద మువ్వన్నెల జెండా



జాతీయ జెండా ఎగరవేస్తున్న మామిడి భీమ్‌రెడ్డి

**కొత్తూర్, ఆగస్టు 2, ప్రభాతవార్త :** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మెన్ మామిడి భీమ్‌రెడ్డి సొంతూరైన కొత్తూర్ మండలంలోని పెంజర్ల గ్రామంలో మంగళవారం ఆజాదీ కా అమృత మహోత్సవాలు పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన పిలుపుమేరకు చరిత్రలోనే తొలిసారిగా గర్‌గర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ముందుగానే ఊరందరి సమక్షంలో తన ఇంటి మీద జాతీయ జెండాని ఆవిష్కరించారు. అందరూ కూడా తమతమ ఇండ్ల మీద జెండాలను ఎగురవేయాలని అందరికి ఆదర్శంగా నిలిచారు. ఇలా ఇండ్ల మీద జెండా వందనం చేయడం వలన దేశభక్తి, జాతీయ సమగ్రత పౌరుల అందరిలో అలవడుతుందన్నారు. అలాగే మన జాతీయ మువ్వన్నెల జెండాను మొదటగా మనకు అందించిన జాతీయ పతాక రూపకర్త, స్వతంత్ర్య సమర యోధుడు పింగళి వెంకయ్యకు 146వ జయంతి నివాళులర్పించారు. ఆయన రూపొందించిన ఆ త్రివర్ణ పతకంయే నేటికి కోట్లాది భారతీయ హృదయాల్లో దేశభక్తిని ప్రతిబింబించే చిహ్నంగా విరాజిల్లుతుందన్నారు. అనంతరం గ్రామ సిబ్బందికి నిత్యావసర కిట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు మల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, సంగం శివ, కృష్ణ, ఎం.నవీన్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

### క్షేత్రస్థాయిలో వరి తూకాలు పరిశీలించిన ఏవో పద్మావతి



నారుమడిని పరిశీలిస్తున్న ఏవో పద్మవతి.

**బొంరాస్‌పేట్,ఆగస్టు2ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల పరిధిలోని రేగడిమైలారం గ్రామంలో క్షేత్రస్థాయిలో వరి తూకాలు పరిశీలించి రైతులు నారుమడిలో తీసుకోవాల్సి నజాగ్రత్తలను మండల వ్యవసాయ అధికారి పద్మవతి వివరించారు.10 నుండి 12 రోజులనారుమడిలో నారు ఆరోగ్యకరంగా ఉండటానికి 1కిలో నత్రజని,1కిలో పోటాష్ వేసుకోవాలి. అదేవిధంగా నారు పీకి నాటేందుకు వారం రోజులముందుగా ఒక ఎకరాకి సరిపడే నారుమడిలో 1కిలో క్యాబోఫురాన్(3జి) గుళికలు తడిలో వేసుకున్నట్లైతే తరువాత వచ్చే మొగిపురుగును నివారించవచ్చు అన్నారు.నారు పీకిన తర్వత నారును క్లోరిపైరోఫోస్‌లో ముంచి పొలంలో నాటుకున్నట్లైతే 30 రోజుల వరకు ఎటువంటి పురుగు కానీ తెగులు అశించకుండా కాపాడుకోవచ్చని రైతులకు ఆమే సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

### నేడు మండలానికి రానున్న మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**యాచారం, ఆగస్టు 2 ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి నేడు మండలంలో పర్యటించనున్నట్లు మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పాశం జయప్రకాష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు తహసీల్దార్ కార్యాలయం ముందు విఆర్ఎలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఎబిసిడి వర్గీకరణ సాధనకు చేస్తున్న నిరహార దీక్షలకు ఆయన మద్దతు తెలపనున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత : మంత్రి మల్లారెడ్డి



కీసర ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలను అందిస్తున్న మంత్రి మల్లారెడ్డి

**కీసర,ఆగస్టు2,ప్రభాతవార్త:** కార్పోరేటుకు ధీటుగా సర్కారు బడుల్లో పేద విద్యార్థులకు గుణాత్మక విద్య నందించడమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు.మంగళవారం కీసరలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రోటరీ క్లబ్,మల్లారెడ్డి సేవా ట్రస్టు ఆద్వర్యంలో 600 మంది విద్యార్థిని,విద్యార్థులకు ఉచితంగా షు,సాక్స్,టై,పెన్స్ పంపిణీలో మంత్రి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలను కల్పించి అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యమిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తుందని అన్నారు.బడి ఈడు చిన్నారులందరిని ప్రభుత్వ పాఠశాలకు పంపాలని సూచించారు.విద్య లేకుంటే కలిగే ఇబ్బందులను తల్లిదండ్రులకు వివరించారు.చదువుతో సమాజంలో పేరు ఉంటుందని.అందుకు ప్రతి ఒక్కరు చదువుకోవాలన్నారు.విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులను ప్రయివేటు పాఠశాలలకు పంపి ఆర్థికంగా నష్టపోవద్దని ప్రభుత్వ పాఠశాలల్లో కార్పోరేట్‌కు ధీటుగా విద్యను అందిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జనార్ధన్‌రెడ్డి,మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ భద్రారెడ్డి,జడ్పి వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్,ఎంపిపి ఇందిర,ఎంపిడిఓ పద్మావతి,సర్పంచ్ నాయకపు మాధురి,మండల పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి,పిఏసిఎస్‌చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి,ఎంఈఓ శశిదర్,ఉపసర్పంచ్ తటాకం లక్ష్మణ్‌శర్మ,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అర్ధాంతరంగా ఆగిన పేర్కంపల్లి వంతెన నిర్మాణ పనులు



పేర్కంపల్లి బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న టిఆర్ఎస్ నాయకులు,ప్రజలు

**-ఆందోళన బాట పట్టిన టిఆర్ఎస్ నాయకులు**

**-కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని డిమాండ్ చేసిన కరణం**

**యాలాల ఆగష్టు 2,ప్రభాతవార్త :** యాలాల మండల పరిధిలోని పేర్కంపల్లి వంతెన నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి.ఫలితంగా సుమారు నాలుగు గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం ఇబ్బందిగా మారింది.ముఖ్యంగా పేర్కంపల్లి,పేర్కంపల్లి తాండా వాసులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అధికారుల పర్యవేక్షణా లోపం ప్రజలకు శాపంగా మారింది.కాంట్రాక్టర్ అందినంత బిల్లులు దండుకొని బిచాణా ఎత్తేయ్యడంతో గత ఆరేళ్లుగా వంతెన నిర్మాణ పనులు నిలిచినట్లు తెలుస్తోంది.దీంతో స్పందించిన యాలాల మాజీ ప్రజాప్రతినిధులు కరణం పురుషోత్తం రావు,సిద్రాల శ్రీనివాస్‌లు ఆయా గ్రామాల ప్రజానీకంతో కలిసి అర్ధాంతరంగా ఆగిపోయిన వంతెనను సందర్శించి పరిశీలించారు.కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే నిర్మాణం ఆగిపోయిందని కరణం మండిపడ్డారు.వంతెన పిల్లర్ల వరకే పనులు చేపట్టిన కాంట్రాక్టర్ సుమారు 72 లక్షల వరకు బిల్లులు దండుకొని బిచాణా ఎత్తేయ్యడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.బిల్లులు దండుకొని అడ్రస్సు లేకుండా పోయిన కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్ట్‌లో పెట్టి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్‌చేశారు.సదరు కాంట్రాక్టర్ పనితీరుపై మాజీ మంత్రి,ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి దృష్టికి తీసుకెల్లగా కొంతమేర పనులుముందుకు సాగాయాన్నారు.బిల్లు తీసుకొని పనులు నిలిపివేసిన కాంట్రాక్టర్‌పై ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలు వత్తిడి తెచ్చినిర్మాణ పనులు గాడిలో పడేలా చూడాలని వారు డిమాండ్ చేశారు.ఎమ్మెల్యే.ఎమ్మెల్సీలు కూడా దృష్టి సారిస్తున్నాఅధికారులు నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారని కరణం ఆగ్రహం వ్యక్తం చేశారు.కరణంతో పాటు సిద్రాల శ్రీనివాస్,సొసైటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి,యాదవరెడ్డి,భీమప్పసర్పంచు,యాదప్ప బిజె,రాంచందర్, కుర్వ రాములు,శ్రీనివాస్‌గౌడు తదితరులు పాల్గొన్నారు.ఇదిలా ఉండగా అధికార పార్టీ నాయకులే ప్రజా సమస్యలపై పోరాటం చేయడం ప ట్ల పలువురు ప్రశంసిస్తున్నారు.చాలా రోజుల తర్వాత మళ్లీ ప్రజా సమ స్యలపై గళం విప్పుతున్న ఈ నాయకుల తీరును పలువురు మెచ్చుకుంటున్నారు.

# పరిహారం ఇవ్వకపోతే మా భూములు మాకు ఇవ్వండి

**-చందన్‌వెల్లి భూనిర్వాసితులు**

**-3వ రోజు ఆందోళన చేపట్టిన రైతులు**



ఆందోళన చేస్తున్న రైతులు

**షాబాద్, ఆగష్టు 2, ప్రభాతవార్త :** భూపరిహారం ఇవ్వకుంటే మా భూములు మాకు అప్పగించాలని చందన్‌వెల్లి భూనిర్వాసితులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూపరిహారం కోసం చందన్‌వెల్లి భూనిర్వాసితులు చేపడుతున్న ఆందోళన కార్యక్రమం మంగళవారంతో 3వ రోజుకు చేరుకుంది. వర్షంలో సైతం తమ ఆందోళనను వందమందికి పైగా రైతులు కొనసాగించారు. అక్రమార్కులకు వంతపాడుతున్న అధికారులు వెంటనే అర్హులైన రైతులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. తాతల కాలం నాటి నుండి భూమిని సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్న కుటుంబాలను భూములు తీసుకుని పరిహారం చెల్లించకుండా రోడ్డుపాలు చేశారని ఆవేధన వ్యక్తం చేశారు. అక్రమార్కులకు నష్టపరిహారం చెల్లించి, అర్హులైన రైతులను నట్టేట ముంచారని అన్నారు. తమకు పరిహారం అందే వరకు ఆందోళన విరమించేది లేదన్నారు. ఇప్పటికైన అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అర్హులైన రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, బీజేపీ ఓబీసీ జిల్లా కార్యదర్శి మాణెయ్య, బీజేవైఎం జిల్లా కార్యదర్శి రాము, రాష్ట్ర కన్వీనర్ రవీం దర్‌రెడ్డి,సీనియర్ నాయకులు రవిగౌడ్, కిసాన్‌మోర్చా మండల అధ్యక్షుడు హరీష్, బీజేవైఎం నాయకులు, చందన్‌వెల్లి, హైతాబాద్, రైతులు పాల్గొన్నారు.

## హరిత పీర్జాదిగూడే లక్ష్యం కావాలి



మేడిపల్లి మారుతీనగర్‌లో మొక్కలు పంపిణీ చేస్తున్న మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్ అనంతరెడ్డి

**మేడిపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త:** హరిత పీర్జాదిగూడ లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని పీర్జాదిగూడ నగర మేయర్ జక్క వెంకట్‌రెడ్డి నగర ప్రజలకు పిలుపునిచ్చారు. 8వ విడత హరితహారం కార్యక్రమంలో భాగంగా మంగళవారం నగరంలోని 1వ డివిజన్, 24వ డివిజన్‌లలోని కాలనీవాసులకు వివిధ రకాలైన పండ్లు, పూల మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత ్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 8వ విడత హరితహారం కార్యక్రమంలో ప్రతీ ఇంటికి 6 మొక్కలను అందజేస్తున్నట్లుగా వెల్లడించారు. మొక్కలు పెంచడంద్వారా నగరంలో పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటుగా పర్యావరణాన్ని పరిరక్షించేందుకు దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రతీ ఇంటా మిద్దెతోటల పెంపకాన్ని చేపడితే నాణ్యమైన కూరగాయలు, ఆకుకూరలు లభించడంతో పాటుగా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని అన్నారు. ఆకుపచ్చ పీర్జాదిగూడ నిర్మాణంలో ప్రజలందరూ బాగస్వాములు కావాలని కోరారు. అనంతరం నగర కమిషనర్ డాక్టర్ పి. రామకృష్ణారావు మాట్లాడుతూ..ఆకుపచ్చ పీర్జాదిగూడ లక్ష్యంగా మిద్దెతోటల పెంపకంతో పాటుగా హోం కాంపోస్టింగ్ తయారి విధానాన్ని చేపట్టాలని కోరారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాదుల నుండి రక్షించుకునేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్, 24వ డివిజన్ కార్పొరేటర్ యెంపల్ల అనంతరెడ్డి, డిఈ శ్రీనివాస్, నాయకులు పప్పుల అంజిరెడ్డి, మనోరంజన్‌రెడ్డి, వెంకటేష్, రఘువర్ధన్‌రెడ్డి, 1వ డివిజన్, 24వ డివిజన్‌ల పరిధిలోని కాలనీల మహిళలు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు అండ

**కొడంగల్,ఆగస్టు2ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు అండ అని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.మంగళవారం నాడు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కొడంగల్ మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన ఎన్ అనంతయ్య తండ్రి చెన్నయ్య కుటుంబానికి ఎల్‌వోసి ద్వార 1లక్ష రూపాయాల చెక్కును అందజేశారు.సీఎం సహాయనిధి పేదకుటుంబాలకు అండగా ఉంటుందని, ఆనారోగ్యానికి గురైనవారికి ప్రవేట్ ఆసుపత్రులలో అయ్యే ఖర్చు ప్రభుత్వం భరిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.



చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి.

## చిన్నతనం నుండే ఆరోగ్య పరిరక్షణకు పాటుపడాలి



తెలంగాణ అమరవీరుడు కామేశ్వర సాయికి నివాళులు అర్పిస్తున్న నిర్వాహకులు

**ఆమనగల్లు, జులై02, ప్రభాతవార్త:** ఆరోగ్య పరిరక్షణకు ప్రతిఒక్కరూ వ్యక్తిగత ప్రాధాన్యతనివ్వాలని కవి, తెలంగాణ సోయి రచయిత, విశ్రాంతి తెలుగు ఉపాధ్యాయుడు గుండోజు యాదగిరి, స్థానిక ఇంచార్జీ ఎంఈఓ సర్దార్‌నాయక్ అన్నారు. మారుతున్న జీవనశైలి విధానంలో అనేక రకాల నూతన రుగ్మతలను ఎదుర్కోవలసి వస్తుందని వాటి బారి నుండి పడకుండా ఆరోగ్య పరిరక్షణ పద్దతులు విధిగా పాటించాలని వారు సూచించారు. మంగళవారం ఆమనగల్లు పట్టణంలోని బస్టాండ్ సమీప ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఏర్పాటు చేసిన మెడికల్ కిట్స్ పంపిణీ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ కొమ్ము తిరుపతి, ప్రముఖ న్యాయవాది లక్ష్మణశర్మలతో కలిసి పంపిణీ చేశారు. తెలంగాణ ఉద్యమంలో అమరుడైన కామేశ్వర సాయి ప్రసాద్ జ్ఞాపకార్థం బోస్కో సేవా కేంద్ర డైరెక్టర్ ఫాదర్ శరత్, పారా తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ సొడబత్తిన అంబేద్కర్ వారి సహకారంతో హెచ్‌ఆర్‌సి జిల్లా కోఆర్డినేటర్ కొమ్ము తిరుపతి ఆధ్వర్యంలో విద్యార్థులకు మెడికల్ కిట్‌ల పంపిణీని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన పంపిణీ ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యసిద్ది కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య భద్రత ప్రమాణాలకు పెద్దపీట వేయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, అవ్వారి శివలింగం, పరమేశ్, కుర్మయ్య, నజీర్, జి. సుధాకర్, సంజీవ్, వర్కాల శేఖర్, బి.వి పార్థు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగులపంచమి



నాగదేవత పుట్టకు పూజలు చేస్తున్న మహిళలు.

**తాండూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త :** నాగుల పంచమి వేడుకలు తాండూరులో మహిళలు భక్తిశ్రద్దలతో జరుపుకొన్నారు. మంగళవారం నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని మహిళలు ఉదయం నుంచే నాగుల పుట్టల వద్దకు వెళ్లి నాగదేవతలకు పాలు పోస్తూ పూజలు నిర్వహించారు. పట్టణంలోని పలు చోట్ల నాగదేవతల పుట్టలకు ప్రత్యేక పూజలు చేసి పాలు పోసేందుకు భక్తులు బారులు తీరారు. పట్టణంలోని పసారం కాలని, గుమాస్తా నగర్ కాలని, బండప్పబాయి, ఇందిరానగర్ రాంమందిర్, శాంతుమల్ టాకీస్ తదితర ప్రాంతాలలో ఉన్న నాగదేవత పుట్టకు పాలు పోసేందుకు మహిళలు, యువకులు, పిల్లలు పెద్ద ఎత్తున తరలివచ్చి నాగదేవత పుట్టలకు ప్రత్యేక పూజలు చేశారు. కోరిన కోరికలు తీర్చాలని నాగదేవతకు పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. మరోవైపు పంచమిని దృష్టిలో ఉంచుకుని పలు దేవాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

## సిపిఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

- పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు విజయలక్ష్మిపండిత్



సమావేశంలో మాట్లాడుతున్న విజయలక్ష్మి పండిత్.

**తాండూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త :** భారత కమ్యూనిష్టు పార్టీ(సిపిఐ) వికారాబాద్ జిల్లా మూడవ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు, ఆహ్వాన సంఘం అధ్యక్షురాలు విజలక్ష్మిపండిత్ కోరారు. మంగళవారం తాండూరులోని తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఈ నెల 4న గురువారం సిపిఐ పార్టీ వికారాబాద్ జిల్లా మూడవ మహాసభను నిర్వహించనున్నట్లు తెలిపారు. తాండూరు పట్టణంలోని సమద్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న మహాసభలకు ముఖ్య అథితిగా మాజీ ఎమ్మెల్యే, సిపిఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ మహాసభకు తాండూరు ప్రాంతంతో పాటు జిల్లాలోని వివిద నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని, మహాసభను విజయవంతం చేయాలని కోరారు. సిపిఐ పార్టీ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, వారి సమస్యల సాధన కోసం ఎళ్లవేళల ఉద్యమిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ తాండూరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు మునీర్ అహ్మద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ని సన్మానించిన బుక్క వేణు గోపాల్



బండి సంజయ్‌ను సన్మానిస్తున్న బుక్క వేణుగోపాల్

**శంషాబాద్ ఆగస్టు2,ప్రభాతవార్త :** తెలంగాణ భారతీయ జనతా పార్టీ చీఫ్ కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ చేపట్టిన మూడవ విడత ప్రజా సంగ్రామ యాత్ర సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి నాయకుడు భువనగిరి నియోజకవర్గం సంగ్రామ యాత్ర ఇంచార్జ్ బుక్క వేణుగోపాల్ మంగళవారం యాదాద్రిలో ఆయనను శాలువాతో సన్మానించి అభినందించారు.రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్రలు చేస్తూ ప్రజాసమస్యలపై సంగ్రామం చేస్తున్న బండి సంజయ్ రాష్ట్రంలో బిజెపితో బలోపేతం చేస్తున్నారని ఆయన నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించి కుటుంబ పాలనకు మారుపేరుగా మారిన టిఆర్ఎస్‌కి చరమగీతం పాడే రోజు వస్తుందని పేర్కొన్నారు.బండి సంజయ్ నేతృత్వంలో జరుగుతున్న సంగ్రామ యాత్ర ప్రజల్లో చైతన్యాన్ని నింపుతున్నదని మరోవైపు టిఆర్ఎస్ పార్టీ పథనానికి నాంది పలుకుతున్నదని బుక్క వేణుగోపాల్ స్పష్టం చేశారు.

## గిరివి మహాసభ అధ్యక్షుడిగా హర్జీరాం సిర్వి



**శంషాబాద్ ఆగస్టు 2,ప్రభాతవార్త :** అఖిలభారత గిర్వి మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా శంషాబాద్‌కు చెందిన అర్జిరామ్ సిర్వి ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా ఎన్నికైన ఆయనను స్థానిక నాయకులు మంగళవారం సన్మానించారు.లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకుడు హనుమంతు నాయక్,శంషాబాద్ మండల బిజెపి ఉపాధ్యక్షుడు మెండే కుమార్ యాదవ్,బిజెవైఎం నాయకుడు కనకమామిడి కిట్టు ముదిరాజ్,అమరేందర్ చారి,తదితరులు ఆయనను పూలమాల శాలువాతో సన్మానించారు.

## కళాశాల యాజమాన్యం తప్పుకు సంప్లమెంటరీ పరీక్షకు దూరమైన విద్యార్థి

**మేడ్చల్, ఆగస్టు 2, ప్రభాతవార్త :** పరీక్ష ఫీజు వసూలు చేసి ఆ ఫీజును ఇంటరీమీడియట్ ఎగ్జామ్ బోర్డుకు కళాశాల యాజమాన్యం చెల్లించకపోవడంతో సంప్లమెంటరీ పరీక్షకు ఇంటర్ విద్యార్థిని దూరమైన సంఘటన మేడ్చల్‌లో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం మేడ్చల్ పట్టణంలోనిజాగృతి ఒకేషనల్ కళాశాలలో ఇంటర్‌మీడియట్ ద్వితీయ సంవతసరం చదివే గుండ్లపోచంపల్లికి చెందిన విద్యార్థిని అంకిత పరీక్షలో తప్పిపోయిన సబ్జెక్టుకు సంప్లమెంటరీ పరీక్ష కోసం కళాశాల యాజమాన్యానికి ఫీజు చెల్లించింది. ఆమె రాసే పరీక్ష నేడు (బుధవారం) ఉండగా హల్‌టికెట్ కోసం మూడు నాలుగు రోజులుగా కళాశాలకు తిరుగుతున్నది. తీరా ఆమె హల్‌టికెట్ రాలేదని తెలియడంతో తీవ్ర మనోవేదనతో మనస్థాపానికి గురైంది. హల్‌టికెట్ ఎందుకు రాలేదని ఆమె తండ్రి కళాశాల యాజమన్యాన్ని నిలదీయగా అసలు విషయం బయటపడింది. విద్యార్థిని నుంచి పరీక్ష ఫీజు తీసుకున్న యాజమాన్యం బోర్డుకు ఆ ఫీజును చెల్లంచకపోవడంతో హల్‌టికెట్ రాలేదు.నిర్లక్ష్యం వహించిన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి పరీక్ష ఫీజు చెల్లింపులో నిర్లక్ష్యం వహించిన జాగృతి కళాశాల యాజమాన్యంపై అధికారులు చర్యలు తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోదా అరుణ్ యాదవ్ డిమాండ్ చేశాడు.విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటం ఆడుతున్న ఇలాంటి కళాశాలల లేకుండా చూడాలని కోరాడు.విద్యార్థినిని ఆదుకుంటాం విద్యార్థిని అంకిత పరీక్ష ఫీజును కళాశాలకు చెల్లించగా, తమ సిబ్బంది చేసిన పొరపాటు వల్ల ఆమె పరీక్ష ఫీజులు చెల్లింపులో తప్పు దొర్లి ఫీజు పే కాలేకపోయిందని కళాశాల ప్రిన్సిపల్ గోవింద్ వివరణ ఇచ్చాడు. భవిష్యత్‌లో ఆమె చదివే డిగ్రీకి తాము పూర్తి బాధ్యత వహించి చదివిస్తామని హమి ఇచ్చారు.

## మధురానగర్‌లో బూస్టర్ డోస్‌ల పంపిణీ

**శంషాబాద్ ఆగస్టు2,ప్రభాతవార్త :** రెండవ డోసు తీసుకుని ఆరు నెలలు పూర్తి అయిన వారందరూ బూస్టర్ డోస్ టీకాలు తీసుకోవాలని మధురానగర్ కౌన్సిలర్ స్రవంతి శ్రీకాంత్ రెడ్డి శంషాబాద్ సింగిల్ విండో చైర్మన్ మధం మల్లారెడ్డి సూచించారు.మంగళవారం మధుర నగర్‌లోని పోచమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన బూస్టర్ డోస్‌ల పంపిణీ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు.కరోనా మహమ్మారి మొదలు సమయంలో మొదటి రెండు డోసులు తీసుకున్న వారందరూ ప్రస్తుతం అదనపు డోసును తీసుకోవాల్సిన అవసరం ఉన్నదని సూచించారు.భయంకరమైన కరోనా వ్యాక్సిన్‌ను తట్టుకుని శక్తి అదన డోస్‌లో ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు గోటూరి పవన్ గౌడ్,ప్రధాన కార్యదర్శి ఈదుల నరసింహ గౌడ్,స్థానిక నాయకులు గోవర్ధన్ రెడ్డి,అడ్వకేట్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



బూస్టర్ డోస్ టీకా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం